క్లుప్తంగా

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గిరిజన సంఘం నాయకులు

చివ్వెంల(సూర్యాపేట) : మిర్యాలగూడలో నేటి నుంచి నిర్వహించనున్న గిరిజన రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రాజేందర్ నాయక్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని మున్యానాయక్ తండాలో ఆ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల సమస్యలపై నిర్వహించే ఈ సదస్సుకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు తప్పనిసరిగా తాపించాలి

అర్వపల్లి : జీవాల్లో నట్టల నివారణ కోసం నట్టల మందును పెంపకందారులు తప్పనిసరిగా తాపించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి అర్జున్ కోరారు. మంగళవారం కోడూరు, సూర్యనాయక్‌తండాలలో 1,820 జీవాలకు నట్టల నివారణ మందు తాపించారు. ఈకార్యక్రమంలో వీఎల్‌ఓ కెఎస్‌ఎస్ పద్మ, పెంపకందారులు లునావత్ రమేష్, టీక్యా, నంద, రాజు, సురేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



తిరుమలగిరి : విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : వెలిశాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.10 వేల విలువ గల గేమ్స్ కిట్‌ను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రం గౌడ్, కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, హెడ్ మాస్టర్ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు ఇవ్వాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నూతనకల్ : శిఖం భూముల్లో సాగు చేసుకుంటున్న దళితులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన రైతులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి శిఖం భూముల్లో పంటలను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. భూములకు ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో అధికారులు వేధిస్తున్నారని సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో గంటా లక్ష్మయ్య, చక్రధర్, సాలయ్య, వీరస్వామి, మల్సూర్, మేడి వెంకటయ్య, గంటా చిన చంద్రయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

అర్వపల్లి : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఉద్యానవనశాఖ డివిజన్ అధికారిణి స్రవంతి, మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తిమ్మాపురం రైతు వేదికలో నిర్వహించిన ఆయిల్‌పామ్, వరిపంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిందు సేద్యం పథకం ద్వారా అర్హులైన రైతులకు 80 నుంచి 100శాతం రాయితీపై బిందుసేద్య పరికరాలను అందించడం జరుగుతుందని చెప్పారు. సదస్సులో ఏఈఓ నేరెళ్ల సత్యం, పతంజలి ఆయిల్‌పామ్ ఫీల్డ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు తగదు

మద్దిరాల : రైతుల పొలాల్లో నీరు పారకుండా ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడం తగదని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి పాక అమృతమల్లు అన్నారు. మంగళవారం మద్దిరాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పొలాల్లో నీరు పారక వదిలేస్తున్నారన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొన్నదని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. సమావేశంలో నాయకులు రేసు లింగయ్య, మామూనూరి ఉపేందర్, శ్యాంరెడ్డి, సాయి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

సూర్యాపేట రూరల్: భవిష్యత్ అంతా సైన్స్‌దేనని ఆ దిశగా విద్యార్థులు పఠనాశక్తిని పెంపొందించుకోవాలని ప్రిన్సిపల్ ప్రమీల సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి సైన్స్ రంగంలో విశేష సేవలందించిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి పని వెనకాల సైన్స్ దాగి ఉంటుందని దానిని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధించాలన్నారు. సైన్స్‌డే సందర్భంగా పాఠశాలలో వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలతో పాటు సైన్స్ సెమినార్ కూడా నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్ అంతా సైన్స్‌దే

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్, డి.కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రిన్సిపాల్ రమేష్, హెచ్‌ఎం బి.కృష్ణయ్యలు సర్.సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రలేఖనం, వ్యాసరచన, రంగోళి, క్విజ్, ఉపన్యాసం పోటీలను నిర్వహించి, ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, మానసవీణ, సెరినా, ఎం.రమేష్, భూతం యాకమల్లు, కావలి కార్తీక్, శ్రీనివాస్, జి.రాజేంద్రకుమార్, కరుణాకర్, గణేష్, హరిత, టి.శ్రీనివాసులు, దారం నాగరాజు, సుగుణ, రామచంద్రయ్య, లింగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పసునూర్ మోడల్‌స్కూల్‌లో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సైన్స్ పరికరాలు తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. అదే విధంగా ఉపన్యాస, వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోలి శ్రీనివాస్, ఉపాధ్యాయులు గిరిప్రసాద్, ప్రసన్నా కుమార్, పబ్బతి వెంకటేశ్వర్లు, పరమేష్, గౌసియా భేగం, తమీమ్ సుల్తానా, కవిత తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో మంగళవారం విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ విపిన్‌కుమార్, హెచ్‌ఎం మను, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, దీప, రజిత, యమున, దేవేంద్ర, నిర్మల, సోని పాల్గొన్నారు.



చివ్వెంల : సైన్స్ ఎగ్జిబిట్స్ పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులు

మద్దిరాలలో..

మద్దిరాల: మండల పరిధిలోని చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శివయ్య సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాల్మన్, హఫ్రున్, ఉపేందర్‌రెడ్డి, యాకయ్య, ఉపేందర్, అవిలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వమున్న ప్రతి విద్యార్థి సైంటిస్టే

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రశ్నించే తత్వమున్న ప్రతి విద్యార్థి సైంటిస్టే అని డీఆర్‌డీఓ శాస్త్రవేత్త నీలాంద్ త్రివేది అన్నారు. మంగళవారం స్థానిక కృష్ణవేణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగేష్, ఉపాధ్యాయులు సలీంపాషా, యాదగిరి, సతీష్, పాషా, నరేష్, గిరిధర్, అరుణ పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పరుగులు

- త్వరలోనే బీఆర్‌ఎస్‌లో చేరుతా
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

సూర్యాపేట : విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ జగదీశ్‌రెడ్డి హయాంలో సూర్యాపేట నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత మంత్రి జగదీష్‌రెడ్డి సారథ్యంలో సూర్యాపేట అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. సద్దల చెరువును సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారని చెప్పారు. మెడికల్ కాలేజీని తీసుకొచ్చారని, ఈ కాలేజీతో పేదప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందన్నారు. మంత్రి సారథ్యంలో నియోజకవర్గమే కాకుండా జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిని చూసే బీజేపీకి రాజీనామా చేస్తున్నానని, త్వరలోనే మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రాపర్తి రాము, రాపర్తి రమేష్, రాపర్తి మహేష్, కక్కిరేణి ఆనంద్, కక్కిరేణి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాపర్తి శ్రీనివాస్‌గౌడ్

పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

సూర్యాపేట రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందించడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కేటీ అన్నారం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కంటి సమస్య ఉన్న వారికి అద్దాలు పంపిణీ చేసి, ఆపరేషన్ అవసరమైన వారిని రెఫర్ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ అలివేలు, భీమ్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమ్మసైదులు, ఉప సర్పంచ్ దశరథ, వెంకట్‌రెడ్డి, గాలిబ్, విజయకుమారి, సత్యనారాయణ, శైలజ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

పెన్‌పహాడ్: మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పుట్ట శ్రీనివాస్‌గౌడ్, పొట్లపహాడ్ గ్రామానికి చెందిన నారాయణ రాఘవరెడ్డి, కొండా రాములమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రామినేని పుష్పావతికృష్ణయ్య, ఎంపీటీసీలు మామిడి రేవతిపరందాములు, మేకపోతుల సైదమ్మ, మామిడి అంజయ్య, వావిళ్ల రమేష్‌గౌడ్, చిట్టిపు నారాయణరెడ్డి, నాగార్జున, తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, దంతాల వెంకన్న, కట్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



పుట్ట శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

తిరుమలగిరి (తుంగతుర్తి): తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని, ఎక్కడ అవినీతి జరిగితే అక్కడ ఈడీ, సీబీఐ సంస్థలు వస్తాయని భువనగిరి మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం మండలంలోని తాటిపాములలో ప్రజా గోస, బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కార్నర్ సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని మరిచి ఆర్భాటాలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అవినీతి, అహంకారం, ఆధిపత్యం ధోరణితో ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక, ల్యాండ్, బియ్యం కుంభకోణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్ నాయకులు ఓట్లు కొనడానికి డబ్బు సంచులు సిద్ధం చేశారని, ఓటర్లు డబ్బులకు ఆశ పడకుండా భారతీయ జనతా పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలన్నారు. దళిత బంధు పథకం ఎమ్మెల్యేల బంధు పథకంగా మారిందని ఆరోపించారు. ఒక్కో లబ్ధిదారుని నుంచి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి కడెం రామచంద్రయ్య, వై.దీన్‌దయాళ్, రవి, ఎం.యాదగిరి, సాయిబాబా, వెంకన్న, బంగారి, హనుమంతు, శంకర్, చిరంజీవి, వీరన్న, మహేందర్, సాగర్ పాల్గొన్నారు.



తాటిపాములలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బూర నర్సయ్య గౌడ్

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డీఎస్పీ

సూర్యాపేట టౌన్ : సమాజంలోని ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో దివంగత డాక్టర్ మర్రి లక్ష్మారెడ్డి ప్రాంగణంలో జేవీవీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. కాలుష్యానికి కారణమైన ప్లాస్టిక్ కవర్ల నిషేధంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట సైన్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రమేష్ చంద్ర లు మాట్లాడుతూ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆన్లైన్, ఆఫ్ లైన్ లో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ విజయమోహన్, సెక్టోరియల్ ఆఫీసర్ జనార్దన్, జేవీవీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత మీనారెడ్డి మృతి



సామ మీనారెడ్డి (ఫైల్)

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : మండల పరిధి లోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ మీనా రెడ్డి (58) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిలు మీనారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల సందర్భంగా మీనారెడ్డి పాడెను మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మోశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, తంగేళ్ల కరుణాకర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ పన్నాల అలివేలు సంజీవరెడ్డి, రామచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సత్తిరెడ్డి, వెంకన్న, పాండు నాయక్, సిగ శ్రీనివాస్, అరేంపుల రాజులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని కొత్తతండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. విద్యార్థులు గోపి, మనోజ్, దుర్గాప్రసాద్, ఘని, నవ్యశ్రీ, అనిత, వర్షిత అధికారులు, ప్రజాప్రతినిధులుగా పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపగాని సుధాకర్, నాగమణిలు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఫణిగిరి మేరీమదర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నాగారం : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న నాగారం మండల పరిధిలోని ఫణిగిరి మేరీమదర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ మాట్లాడుతూ ఐఐటీ ఫీజు, కంప్యూటర్, అడ్మిషన్ల ఫీజు, ఎగ్జామ్స్ ఫీజు, పాఠ్యపుస్తకాల పేర్లతో విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజులు కట్టని విద్యార్థులను బయట నిలబెట్టి అవమానపరుస్తున్నారన్నారు. ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్న మేరీమదర్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు పిడమర్తి భరత్, కేశబోయిన వంశీ, మహేష్ పాల్గొన్నారు.



సూర్యాపేటలో విద్యాశాఖ ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

పిల్లలమర్రి మత్స్య సొసైటీని రద్దుచేయాలి

భానుపురి (సూర్యాపేట) : 60ఏళ్లుగా ఒకటే సొసైటీగా ఉన్న సూర్యాపేట, పిల్లలమర్రి, రాయినిగూడెం, కేటీఅన్నారం మత్స్య పారిశ్రామిక సొసైటీని విడగొట్టి పిల్లలమర్రి సొసైటీని ప్రత్యేక సొసైటీగా ఏర్పాటు చేయడాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా మత్స్యశాఖ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంతకాలం ఉమ్మడిగా కొనసాగిన సూర్యాపేట సొసైటీని మత్స్య శాఖ అధికారులు ఎవరికి చెప్పకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పిల్లలమర్రి సొసైటీని ఏర్పాటు చేశారన్నారు. అనంతరం జిల్లా మత్స్య శాఖ అధికారి రూపేందర్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, వెంకన్న, నాగరాజు, సురేష్, నిరంజన్, జానకిరాములు, అంజయ్య, ముత్తమ్మ, లక్ష్మమ్మ, ఎల్లయ్య, వెంకన్న, నాగయ్య, సైదులు, వీరశేఖర్, శంకర్, లచ్చయ్య, జానయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి



రాఘవపురంలో కంటివెలుగు శిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహలత



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

తిరుమలగిరి (తుంగతుర్తి) : 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తిరుమలగిరి ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. మంగళవారం తిరుమలగిరి మండలంలోని రాఘవాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దరావత్ మహేష్, వైద్యాధికారిణి మల్లెల వందన, పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్: ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.డీ. జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిరా కోరారు. మంగళవారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండాలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పాతులోతు రంగమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, దామోదర్ నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులకు భంగం కల్గిస్తే చర్యలు



బొల్లంపల్లిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్న అధికారులు

సూర్యాపేట రూరల్: పౌర హక్కులకు భంగం కల్గిస్తే చర్యలు తప్పవని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. సమాజంలో అంటరాన్నితనాన్ని ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఎంపీటీసీ సరిత, ఆర్ఐ రవి, సూపరింటెండెంట్ లక్ష్మి, రవి, వెన్నెల, జానయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొల్లంపల్లిలో

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ ఎస్సీకాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కంఠమయ్య, సర్పంచ్ దానం సుజాతయాదగిరి, సీనియర్ అసిస్టెంట్ రామరాజు జలేందర్‌రావు, కార్యదర్శి మాధవిక, వీఆర్‌ఏ సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తుంగతుర్తి : మండల పరిధిలోని మానాపురం గ్రామంలో సీసీరోడ్డు పనులను సర్పంచ్ బనోతు సీలమ్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉపాధిహామీ నిధులు రూ.20లక్షలతో గ్రామంలో సీసీరోడ్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్, దశరథ, గణేష్, రమేష్, శ్రీను, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కృషిచేయాలి

చివ్వెంల(సూర్యాపేట) : వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మండల ఎంపీపీ ధరావతు కుమారిబాబు నాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నీటి సమస్య ఉన్న గ్రామాల సర్పంచ్‌లు ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పాపారావు, డీఈఈ పాండు నాయక్, ఎంపీడీఓ లక్ష్మీ.. ఎంపీఓ గోపి, ఏఈలు నవీన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



వేల్పుచర్లలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి: నియోజకవర్గంలోని ప్రతిగ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ కృషి చేస్తున్నారని ఎంపీపీ మన్నె రేణుక అన్నారు. మంగళవారం అర్వపల్లి మండల పరిధిలోని వేల్పుచర్ల, లోయపల్లి, నాణ్యతండాలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కరుణాకర్, శాంతమ్మ, మాణిక్యం, ఎంపీటీసీలు బొడ్డు భద్రమ్మ రామలింగయ్య, గంట సుమలతయల్లయ్య, మాజీ సర్పంచ్ వల్లపు గంగయ్య, మార్కెట్ డైరెక్టర్, ఖమ్మంపాటి నరేష్, కార్యదర్శులు జ్యోతిరెడ్డి, కావ్య, భద్రమ్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

భానుపురి (సూర్యాపేట) : ఏఐటీయూసీ అనుబంధ సంస్థ టైలర్స్ వర్కర్స్ యూనియన్, టైలరింగ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇలియాస్ హవాయి జన్మదిన సందర్భంగా టైలర్ డే వేడుకలను మంగళవారం పట్టణంలోని ధర్మ భిక్షం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ మాజీ గౌరవ అధ్యక్షుడు బొమ్మగానీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలియాస్ హవాయి నవ నాగరిక మానవుడిని తీర్చిదిద్దడానికి కుట్టు మిషన్ కనిపెట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు చామల అశోక్, కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏఐఎస్‌ఎఫ్ అధ్యక్షులు గోపగాని రవి, టైలరింగ్ యూనియన్ నాయకులు బండపల్లి పాండురంగ చారి, మేరేటి సత్యనారాయణ, గట్ల సిద్ధప్ప, పున్నం రమేష్, దికొండ రవికుమార్, కర్నే ఉపేందర్, రవ్వ రాంబాబు, దేవిరెడ్డి వీరారెడ్డి, శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



భానుపురి : వేడుకల్లో పాల్గొన్న టైలర్లు

తుంగతుర్తి: టైలర్స్ డే సందర్భంగా మంగళవారం తుంగతుర్తిలో దర్జీలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశాలీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టైలర్ల సమస్యలను పరిష్కరించి, దర్జీలకు కుట్టుమిషన్లు పంపిణీ చేయాలని కోరారు. టైలర్ షాపులకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై రుణాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎనగందుల గిరి, ఎండీ రహీం, గోపి, వెంకన్న, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తూమును మూసిన అధికారులు

నూతనకల్: మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామ శివారులోని రేణికుంట చెరువు తూమును అధికారులు మూసి వేశారు. చెరువు తూమను అక్రమంగా తీసి నీటిని వృథా చేస్తున్న విషయం తెలిసి అధికారులు గ్రామానికి వచ్చి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం.డీ. జమీరుద్దీన్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం నీటిని వృథా చేస్తున్నారని ప్రభుత్వ నిబంధనల మేరకు తూములను తీసి నీటిని తొలగించే అధికారం ఎవరికీ లేదన్నారు. తూములు తెరిచే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఏఈ శ్రీకాంత్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.